# సత్సంగ సంకలనం



కేకలతూరి క్రిష్ణయ్య



# అంకితం

మా తల్లి జన్మనిచ్చింది.  మా సోదరి శ్రీమతి సంపూర్ణమ్మ గారు ఎంతో ప్రేమతో

విధ్యాబుద్దులు నేర్పి, నాకొక మంచి జీవిత భాగస్వామినిచ్చి

నిండు జీవితాన్నిచ్చినారు. కృతజ్ఞతలతో

ఈ పుస్తకం ఆమెకు అంకితం

# సత్సంగ సంకలనం

" దేశ బాషలందు తెలుగు లెస్స"

శ్రీ కృష్ణ దేవరాయలు

" ఏ అభిప్రాయాన్నైనా సమర్ధంగా ప్రకటించగల శక్తివంతమైన బాష తెలుగు"

ప్రొఫెసర్ హాల్డిన్


: - సేకరణ - :

సాంకేతిక విశ్లేషణ

**కేకలతూరి క్రిష్ణయ్య**

- : చిరునామా : -

8-3-678/46, ప్రగతినగర్, యూసఫ్గూడ,

హైదరాబాదు - 500 045.

ఫోన్ నెం. 040 - 23747172 సెల్ నెం. 9394033678


## కృతజ్ఞతాభివందనాలు


" సత్సంగ సంకలనం " నా తృతీయ పుస్తక ప్రచురణకు, సహృదయంతో సహకరించిన వారికి హృదయ పూర్వకంగా నమస్కరిస్తూ . . .

☞ నా రచనకు సహకరించిన రచయిత మరియు సినీ సీనియర్ టెక్నిషియన్, నట సిద్ధాంతకర్త శ్రీ రాజా శివానంద గారికి. . .

☞ రచయిత, సినీ దర్శకులు, యోగ సాధకులు శ్రీ బీరం ధ్యాన మస్తాన్ గారికి. . .

☞ శ్రద్ధతో డి.టి.పి. పేజ్మేకింగ్, కవర్ పేజి డిజైన్ చేసి సహకరించిన చందుకి . . .

ఇంకా సలహాలు, సహకారాలు అందించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియ జేయుచున్నాను.

భవదీయుడు

కేకలతూరి క్రిష్ణయ్య

**Satsanga Samkalanam**
By
**K. Krishnaiah**
Cell : 93940 33678
Tel : 040 - 23746600
Fax : 040 -23745277

Author
Third Book
**July 2008**

Copies : **1000**
Price : **Rs. 70/-**

D.T.P. & Page Making
**V. Chandu**

Printed at : **Accurate Printers**
Himayat Nagar, Hyderabad - 29.
Tel : 040 - 27608463

Copies Available with **Keecommunications**
Shop No : 14 & 19,
Annapurna Block,
Aditya Enclave,
Ameerpet, Hyderabad - 38.
**Cell : 93940 33678**
**Tel : 040 - 23746600**

## విషయ సూచిక

1. ముందుమాట I
2. రచయిత ఆత్మ నివేదన III
3. గీతాసారం 1
4. భగవంతుడు 1
5. దేవతల గర్వభంగం 7
6. మానవసేవే మాధవసేవ 9
7. మధర్ థెరిస్సా నిస్వార్ధ సేవ 9
8. అబ్బురమనిపించే సేవా కార్యక్రమాలు 11
9. అయిష్టతతో మొదలు పెట్టినా మంచి కార్యాలు సఫలమౌతాయి 12
10. యువశక్తి - సమాజసేవ 13
11. నాలుకను అదుపు చేస్తే ... 15
12. ధాన ఫలితం 16
13. దాన శీలత్వం అరుదుగా లభించే అద్భుతమైన దైవీకగుణం 17
14. సంపదలకు మూలం సహనం 17
15. గొప్ప ఔదార్యంచూపిస్తున్న సామాన్యుడు 19
16. ఎటువంటి వారి నుండి సహాయం పొందవచ్చు? 19
17. నిజమైన మహోన్నత ధానం 20
18. పుణ్యం 22
19. ఆడంబరం లేని ధానం మంచిది 23
20. దేవుడు సర్వ వ్యాప్తకుడు 23
21. ధర్మో రక్షతి రక్షితః 26
22. విధి విధానం 27
23. బుద్ధి కర్మానుసారిణి 28
24. నిస్వార్ధసేవ 29
25. వజ్ర సంకల్పానికి శ్రీమతి సుధా చంద్రన్ జీవితం ఆదర్శం 32

26. సేవా తత్పరత 33
27. దానం - ధర్మం 34
28. విశ్వ ప్రేమ 37
29. కాలం విలువ 39
30. అనన్యమైన భక్తి, కార్యదీక్షకు దైవ సహాయం 40
31. వృద్ధాప్యం శరీరానికే గాని మనసుకు రాకూడదు 42
32 అందరూ గుర్తించవలసిన గురుతర విషయం 45
33. వాస్తు శాస్త్రము - స్వీయానుభవం 45
34. కుటుంబ వ్యవస్థ - లాభాలు 48
35. వృద్ధాశ్రమాలు 58
36. జంట నగరాలలోనివ వయోధికాశ్రమాలు-
చిరునామాలు 60
37. పుస్తక పఠనం - లాభాలు 67
38. ప్రాణం పోసే కోకిల 68
39. జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి దశోపదేశం 70
40. ప్రమాణాలు 71
41. మహాభారతంలో ఆయుర్వేదం 72
42. మంచి నిద్ర వచ్చుటకు 73
43. ఆయుర్వేద వైద్యము 73
44. ఆహారము - క్రమ శిక్షణ 74
45. అనారోగ్యానికి కారణమైన " ఫ్రీ రాడికల్స్ " 74
46. స్మరణ శక్తికి 84
47. వ్యాధులూ - కొన్ని చిట్కాలు 91
48. కొన్ని మూలికలు - ఔషద వస్తువులు 103
49. రచయిత బయోడేటా 108


# సత్సంగ సంకలనం



కేకలతూరి క్రిష్ణయ్య గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. కావలసినంత జీవితానుభవం, లెక్కకు మించిన గ్రంథపఠనానుభవం, బహుదేశాల పర్యటానుభవం యోగా, ధ్యానం, ఆయుర్వేదం, వాస్తు యిలా ఎన్ని విషయాలలోనో ప్రవేశమే కాదు, పండితుడు కూడా వెయ్యేలా? ఓ భారతీయ మేధావికుండవలసిన లక్షణాలన్నీ ఉన్న సంపూర్ణ మానవుడీయన.

రెండు వేల ఐదు వందల సంవత్సరాల క్రితం గౌతమ బుద్ధుడు మాన లోకం కోసం తపించి, తపస్సు చేసి, సాధించి బోధించినవే 'అష్టాంగ సూత్రాలు' ఇవి పాటించిన వాడికి కష్టాలు, కన్నీళ్ళు , రోగాలు, మృత్యుభయం, ఇవేవీ ఉండవు. అంతేకాదు, ఎంతో ఎంతో ఆనందమయ జీవితాన్ని గడిపి, ఆనంద స్వరూపులుగా జీవించి, నిర్వాణం పొందవచ్చు.

బౌద్ధమతాన్ని అనుసరించినావాడే ' ఆచార్య నాగార్జునుడు' ఈయన బోధించిన ఆయుర్వేద వైద్య శాస్త్రం ఒకరి నుండి వేల మందికి విస్తరించి, ఎందరినో ఆయుర్వేద మహా వైద్యులుగా తయారుచేసి, ఆనాటి మానవులను ఆయురారోగ్యవంతులుగా విలసిల్లడానికి శ్రమించాడాయన.

అసలిప్పుడు 'బౌద్ధం' గురించి ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే - క్రిష్ణయ్య గారి రచన చూస్తూ వుంటే - బౌద్ధం గుర్తుకు తెచ్చుకోక తప్పింది కాదు. మనిషి సుఖంగా జీవించి తరించాలంటే పాటించవలసిన సూత్రాలను అతి సూక్ష్మంగా, అతి తేలికైన మార్గాలను బోధించాడు బుద్ధుడు. అచ్చం అలాగే 'అష్టాంగ మార్గాలు' పదం ఉపయోగించకుండా మానవుడి సుఖ జీవనానికి కావల్సినవన్నీ బోధించాడు క్రిష్ణయ్య గారు.

పూర్వపు మహాగ్రంథాల నుండి ఎన్నో విషయాలను ఎత్తి చెబుతూ, సామాన్య మానవుడికి కష్ట సాధ్యమై విషయాలను కూడా అతి తేలిగ్గా 'యింతేనా!' అనుకునేట్లు చెప్పడమే కాదు, అందరూ ఆచరించి తరించేలా వ్రాశారు ఈ గ్రంథాన్ని.

నిత్య జీవన సూత్రాలనే కాదు 'వాస్తు' ముఖ్యమైన సూత్రాలు, తన జీవితానుభవంలో కొందరు ఎలా సక్సెస్ అయ్యారు మరికొందరు ఎలా విఫలమయ్యారు మొదలగు విషయాలతో పాటు వారి వారి కర్మ ఫలితాల ప్రకారం వాళ్లకు వాస్తు ఎలా ఉపయోగపడకుండా పోయినదీ మొదలగు విషయాలన్నీ విపులంగా చర్చించారీ గ్రంథంలో. నిత్య జీవితంలో అనుసరించవలసిన ఆయుర్వేద సూత్రాలు, ఏ ఏ జబ్బులకు ఏ ఏ మందులు ఎలా వాడవలసింది కూడా వివరించడం జరిగింది.

ఇన్ని విషయాలను ఈయెనలా బోధించగలుగుతున్నాడు? అనుకునే నాలాటి వాళ్ల సందేహాలను తీర్చడానికే అనుకుంటా - పుస్తకం మొదట్లోనే ఆయన నిజ జీవితాన్ని మనకళ్ల ముందు పరిచాడు. అదొక అద్భుతమైన జీవన పోరాటం. అంతేకాదు నీతిగా నిజాయితీగా ప్రవర్తిస్తూ విజయ పధాన్ని అధిగమించిన 'మహా కర్మ వీరుడు' ఈయన నిజ జీవితంతో పాటు, ప్రారబ్ధ కర్మ నుండి అధిగమించడానికి వజ్ర సంకల్పంతో ముందుకు సాగి వికలాంగులందరికీ, ఆదర్శ స్త్రీ మూర్తిగా నిలిచిన ' శ్రీమతి సుధా చంద్రన్' జీవితాన్ని కూడా వివరించి అందరినీ ఉత్సాహపరిచారు ఈ గ్రంథంలో.

ప్రస్తుతం ఓ రకంగా రిటైర్‌మెంట్ జీవితాన్ని గడుపుతున్నాడీయన. చాలామందిలా కులాసాగా గడిపేయడం కాక, తాను తెలుసుకున్న ప్రతి మంచి విషయాన్నీ, తన జీవిత అనుభవాలను పదిమందికీ తెలియ జేయడం కోసం గ్రంథాలు వ్రాస్తూ మనందరికీ ఆదర్శవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.

హేట్సాఫ్ టు క్రిష్ణయ్య గారు! ఆయన ఆశయాలు నెరవేరడానికి కావలసిన ఆయుష్షునూ, శక్తినీ ' ఆ పరమ గురువులు' ఈయనకు కలుగుజేసి ఆశీర్వదించాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఇట్లు

**బీరం మస్తాన్ రావు**

' ధ్యాన మస్తాన్ - సినీ దర్శకుడు '

హైదరాబాద్
1-7-2008

## అభినందన



మిత్రులు క్రిష్ణయ్య గారు ప్రచురిస్తున్న మూడవ పుస్తకం ఇది. ఆయన ఈ రచనా వ్యాసంగంలోకి కాలుమోపడమంటే ఒక విచిత్రమైన మలుపు అనే అనుకోవాలి.

నిన్నటి వరకు వృత్తి, వ్యాపార, ఉద్యోగాల్లో అలుపెరగని సైనికునిగా కృషి చేసి తన కుటుంబాన్ని స్థిర కక్ష్యలో నిలబెట్టి విశ్రాంతి తీసుకో లేకపోయాడు. ఎందుకంటే విశ్రాంతి, అలసట అనేవి, నిర్లిప్తంగా కూర్చోడం ఆతని నైజం కాదు కాబట్టి.

ఈ సమాజానికి ఏదైనా సేవ జేయాలనే తపన ఆయనలో పుట్టకతోనే తోబుట్టువుగా వచ్చింది. అందుకే " స్నేహ హస్తం" పేరుతో కుష్ఠురోగులకు, వరద బాధితులకు, బడుగు వర్గాలకు రెడ్ క్రాస్ సంస్థకు ఇతోధికంగా సహకరిస్తూ వస్తున్నారు. అయినా అది తృప్తినీయలేదు. వస్తు సహకారం కంటే ఆలోచనాత్మకమైన ఒక దీపం వెలిగించాలనే ఈ వ్యాసంగానికి శ్రీకారం చుట్టాడు.

ఈ ప్రేరణకు కూడా నేను రచించిన నట సిద్ధాంత గ్రంథం - " నటసోపానం" వల్లే అనుకుంటాను. ఎందుకంటే ఆ గ్రంథం మొగ్గ తొడిగి పుష్పించిన దశలన్నీ ఆయనకు తెలుసు. పైగా అందుకు తగిన సాధనా సంపత్తి, ఆయనకు అన్ని రంగాల్లో ఆచరణపూర్వకమైన అనుభవం వుంది. పైగా అంతర్గతంగా వున్న వ్రాయగల లక్షణాలు అక్షరదీప్తికి దోహదపడ్డాయి. అందుకే పుస్తకం తెరిస్తే చదివించాలనే ఆసక్తిని రేకెత్తిస్తుంది.

పుస్తకం మస్తకానికి పదును పెట్టి ప్రకాశింప జేస్తుందని నమ్మిన మిత్రులు క్రిష్ణయ్య గారు ఇంకా ఎన్నో పుస్తకాలు వ్రాసి ఈ సమాజానికి అందించాలని అభినందిస్తున్నాను.

మీ వాడు

**రాజా శివానంద**

నట సిద్ధాంత కర్త

హైదరాబాద్
1-7-2008

# ముందుమాట

మానవుడు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, సుఖంగా, ఆనందంగా ఉండవలయునని దుఃఖము ఏ మాత్రము కలుగకూడదని స్వాభావికంగా కోరుకుంటూ ఉంటారు. తనలాగానే పరులకు కూడా సుఖాన్ని, శుభాన్ని కోరటమే మానవ ధర్మం. ధర్మాన్ని అనుసరిస్తూ ఆ జ్ఞానాన్ని ఇతరులకు కూడా బోధించడం, దాన్ని అనుసరించేట్లు చేయటం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

మనం తెలుసుకున్న దానిని, సాధన చేసే దానిని సహజ నిష్కామ కర్మ యోగాన్ని ఇతరులకు ఇచ్చుట అన్నది ప్రపంచములోని అన్ని కర్మలకంటే గొప్పది.ఇతరులకు ఒసంగుటవలననే ఈ ప్రపంచములోని బంధముల నుండి మనం విముక్తి పొందగలం. మనం ఎన్నో గొప్పగొప్పకర్మలు చేస్తూ గొప్ప ఫలితాలు పొందుతూ ఉండవచ్చు. కాని ఆ ఫలితాలను ఇతరులకు ఇవ్వని యెడల మనము వాటికి బానిసలైపోతాము.

ఒక్క మానవుడు తప్ప ప్రకృతిలో గల ప్రాణులన్నీ పరుల కోసమే జీవిస్తున్నాయి. మానవుడు మాత్రం స్వార్ధపరుడై ఇతరులపై ఆధారపడి జీవిస్తున్నాడు. జగదానంద కారకుడైన పరమాత్మను బయటనే వెతుకుతున్నాడు. తన అమూల్య కాలాన్ని వృధా చేసుకుంటున్నాడు. ఆ దేవాది దేవుడు తనలోను, సృష్ఠిలో ప్రతి జీవిలోను ఉన్నాడని అనుభవము ద్వారా తెలుసుకోలేకపోతున్నాడు.

నదులు తమ నీరు తాము తాగవు. వృక్షములు తమ ఫలములను తాము తినవు. మేఘములు ధాన్యములను తినవు. ఇతరులకై ఈ విభూతులు తమ జీవితమును సమర్పిస్తూ ఉన్నవి. సత్పురుషులు తమ సర్వ సంపదలను పరోపకారార్ధమై వినియోగిస్తారు. వృక్షములు పరోపకారార్ధమై ఫలాలిస్తాయి. నదులు పరోపకారార్ధమై ప్రవహిస్తాయి. గోవులు పరోపకారార్ధమై పాలను ఇస్తాయి. ఈ మానవ శరీరం కూడా పరోపకారమొనరించుటకే ఉన్నది.

ఆహారం, నిద్ర, భయం, మైధునం, ఈ కార్యములన్నియు పశువులకు, మానవులకు సమానంగా ఉంటాయి. పశువలకన్నా మానవునికి విశేషంగా, అధికంగా ఉండేది ధర్మాచరణమే. ఈ ధర్మాన్ని అనుసరించని మానవులు పశువులతో సమానము.

దేవుడు తన పాంచభౌతిక దేహాన్ని వీడినతదనంతరం,ధనాదులు ఈ భూమిపైనే ఉండగలవు. పశ్వాదులు పశుశాలలోనే ఉండగలవు. అత్యంత ప్రియురాలైన భార్య శోకముతో గృహ ద్వారము వరకు మాత్రమే వెంట వస్తుంది. మిత్రులు, పరివారము, మంది మార్బలము శ్మశానము వరకు మాత్రమే వెంట వస్తారు.



ఎంతయో పాలన పోషణ చేసి తానేయని భావించిన తన శరీరము చితిలోపల పడు వరకు మాత్రమే వెంట వస్తుంది. కాని జీవునికి పరలోక మార్గ గమనంలో కేవలం తన ధర్మా చరణముతో చేసిన కీర్తి, ఖ్యాతి, పాప పుణ్యాలు మాత్రమే వెంటవస్తాయి.

ధర్మాన్ని నీవు రక్షించినట్టైతే - ఆచరించినట్టైతే అదే నిన్ను రక్షిస్తుంది. కావున మనం దీనిని తప్పకుండా అభ్యసించి ఆచరించాలి. ఇది నిన్ను అన్నివ్యాదుల నుండి, ప్రమాదాల నుండి కాపాడి అమృతత్వానికి చేరుస్తుంది. సత్పాత్రుడైన వానికిదానం చెయ్యాలి. మనసులో శ్రద్దగా దేవుని స్మరిస్తూ ఉండాలి. తల్లిదండ్రులను, గురువులను పూజించి సేవించాలి. ప్రతికర్మను శ్రద్దతో ఆచరించాలి. నీకు కలిగిన దాంట్లో జీవరాశికి ఆహారాన్ని నిత్యం పెట్టాలి. గోవులకు,మొదలగు జంతువులకు గ్రాసం పెట్టాలి.

శతహస్త సమాహార సహస్ర సంకిర (అధర్వణ వేదం) వందచేతులతో సంపాదించాలి. వేయి చేతులతో ధర్మ కార్యాలకు ఖర్చు చేయాలని వేదమంటుంది. అది పుణ్య కర్మ ఫల రూపంలో మన వెంట వస్తుంది. అదే సద్గతి కల్గిస్తుంది. దానం రెండు విధాల లాభాన్నిస్తుంది. దానం - తీసుకున్న వారికి, ఇచ్చిన వారికి ఇద్దరికీ మేలు చేస్తుంది. దానమిచ్చేవారు శ్రద్ధతో దానమివ్వాలి. శ్రద్ధతో లేకపోయినా పాపానికి, దైవానికి భయపడి దానమివ్వాలి. ఇచ్చింది చాలా స్వల్పమని సిగ్గుపడుతూ దానమివ్వాలని తైత్తిరయోపనిషత్తులో ఋషి అన్నాడు. అహంకారంతో, గర్వంతో దానమివ్వకూడదు. సంపదలకు తగినట్లుగా దానమివ్వాలి. చక్కగా పరిశీలన చేసి మనం ఇచ్చే దానం సద్వినియోగం అయ్యేట్లు చూడాలి.

ఒకరికి మనం ఏమిస్తామో అదే మనకు లభిస్తుంది. అపవిత్రమైన పదార్ధాలను ఇతరులకు దానం చేయకూడదని మహర్షులన్నారు. మంచి వస్తువులనే ఇవ్వాలి, మంచి బోజనమే పెట్టాలి. అదే మహా పుణ్య ప్రదమని మహాత్ములన్నారు. ఎదుటి వాడు భగవత్ స్వరూపమని భావించి దాన, ధర్మాలు చేయాలని నీతి కోవిదులన్నారు. అన్నాన్ని మహా ప్రసాదంగా భావించి పూజించాలి. అన్నంతోనే సకల ప్రాణులూ జీవిస్తున్నాయి. ఆ అన్నము పరమాత్మ కృపతో లభిస్తుంది. అందుకే అన్నాన్ని దేవతగా కీర్తిస్తారు. అన్నమే పరబ్రహ్మ, అన్నమే ప్రాణం, అన్నమే సర్వమని శాస్త్రాలు ఉపదేశిస్తున్నాయి. అటువంటి శ్రేష్టపదార్ధాన్ని పేద వారికి పెట్టకుండా తినడం చాలా పెద్ద అపరాధంగా ఋషులు లెక్కించారు. అన్నాన్ని గృహస్తులు విశేషంగా సంపాదించి,అన్నార్తులను ఆదుకోవాలని విశేషమైన పుణ్య ఫలాన్ని సంపాదించాలని వేదవేత్తలన్నారు. అందరూ అన్యోన్య భావంతో పరస్పర సహకారంతో అన్నాన్ని కలిసి భుజించాలని ఈశ్వరోపదేశం.

సమాజంలో ఉంటూ సమాజాన్ని విస్మరించకు, సృష్టిలో జీవిస్తూ సృష్టి ధర్మాన్ని విస్మరించకు, మోక్షాన్ని కోరుతూ దైవాన్ని విస్మరించకు, ఆరోగ్యాన్ని కోరుతూ యోగాచరణను విస్మరించకు.

పుణ్య ఫలాలు కోరుతూ దీనోద్దారణ విస్మరించకు.

వీటిని ఆచరించిన జీవిత సర్వస్వం ఫలప్రదమై సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.

ఇందులో చెప్పిన ధర్మోపదేశాలన్నిటికీ నా శక్తానుసారం వేదముల నుండి,చరిత్రలో జరిగిన సంఘటనలు, ఇటీవలజరిగిన సంఘటనలు చాలా ఇందులో పొందుపరిచాను.

మరియును ఇందులో ఆయుర్వేద వైద్యం గురించి, వ్యాదులు వాటిని నివారణకు మందులు, మూలికలు, వాటి ఉపయోగం గురించి వ్రాయడం జరిగింది. చాలా వరకు అనుభవపూర్వకంగా గుర్తించి సత్ఫలితాలిచ్చేవి చాలా ఉన్నవి. ఆయుర్వేద మందులు రోగ నిరోధక శక్తి పెంచుతూ రోగాన్ని నయం చేస్తుంది. ఆలోపతి వైద్యం తాత్కాలికంగా ఉపశమనం కలిగించి, వ్యాధి నిరోధక శక్తికి నష్టం కలిగిస్తుంది మరియు వాస్తుశాస్త్ర స్వియానుభవం శాస్త్రోక్తంగా వివరణ ఇవ్వడం జరిగింది.

ఈ పుస్తకంలోని ప్రతి విషయాన్ని శ్రద్ధగా చదివి,అందులోని సూక్ష్మం గ్రహించి అవసరమైన జీవులకు దాన ధర్మాలు చేస్తూ, పుణ్య ఫలాలు సంపాదించుకొని, దైవ కృప పొంది ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో అందరూ వర్ధిల్లాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

**సర్వేజనాః సుఖినోభవంతు . . .**

**లోకః సమస్తాః సుఖినో భవంతు !**

**కేకలతూరి క్రిష్ణయ్య**

**రచయిత**



# రచయిత ఆత్మ నివేదన

**ధర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।**

**మా కర్మఫలహేతు ర్భూః మా తే సంగోస్త్వ కర్మణి ॥**

**భగవద్గీత - 47**

తా॥ కర్తవ్య కర్మము నాచరించుట యందే నీకధికారము కలదు. ఎన్నటికీ దాని ఫలముల యందు లేదు. కర్మ ఫలములకు నీవు హేతువు కారాదు. “ కర్మల మానుట యందు నీవు ఆశక్తుడవు కావలదు. అనగా ఫలాపేక్షరహితుడవై కర్తవ్య బుద్ధితో కర్మల నాచరింపుము” అని శ్రీ కృష్ణ భగవానుడు అర్జునునికి ఉపదేశించాడు.

అందరు మానువులు దైవ అంశతో పుట్టిన వారే. అందరిని ఈ లోకంలోనికి కొంత కర్తవ్య నిర్వహణకే దేవుడు పంపుతాడు. సృష్టి నియమాలు తప్పకుండా కర్తవ్య బాద్యత నిర్వహిస్తూ మన పూర్వ జన్మ కర్మలు ప్రక్షాళణ చేసుకోవడమే ఈ మానవ జన్మ సార్ధకం. శ్రీ కృష్ణ భగవానుడు చెప్పినట్లు ఫలితం ఆశించకుండా కర్మ చేస్తూ ఉంటే, మన బాధ్యతలన్నీ దైవమే తీసుకొని సంతోషంగా గమ్యం చేరడానికి సహాయపడుతాడు అని ఎంతో మంది అనుభవములోనికి వచ్చిన సత్యం.

సర్వ జగత్తు పరమాత్మ నుండే ఆవిర్భవించి తమ మనుగడ సాగిస్తోంది. ఆయన శక్తులు అదృశ్యంగానూ, మానవుల ద్వారానూ, ప్రస్ఫుటమవుతుంటాయి. శరీరం ద్వారా జరిగే పనులు మానవ శక్తిలాగ కనిపిస్తాయి. భగవంతుని అదృశ్య శక్తి జీవులలో లేకపోతే వాటి మనుగడ దుర్లభమవుతుంది.

శ్రీ కృష్ణ భగవానుడు భగవద్గీతలో తన విభూతాలను గూర్చి వివరిస్తూ ఇలా అంటాడు.

అహం సర్వస్య ప్రభతో మత్తః సర్వం ప్రవర్తతే,
ఇతి మత్వా భజంతేమాం బుధా : (10-8)

తా॥ నేను సర్వ జగత్తు ఉత్పత్తికే మూల కారకుడను, నావల్ల ఈ జగత్తంతా నడుస్తున్నది. శ్రద్ధా భక్తులు గలిగిన బుద్ధిమంతులగు భక్తులు పరమేశ్వరుడనగు నన్ను నిరంతరం భజిస్తున్నారు.

మానవులలోని ప్రజ్ఞాపాటవాలు రాణించడానికి భగవచ్ఛక్తి అవసరం. వినయ విదేయతలతో ఎవరు ఏ విధమైన కార్యాన్ని నిర్వహించినా దానికి భగవంతుడు సాయపడి విజయవంతం చేస్తాడు. ఎంతటి పరాక్రమవంతుడైనా అహంకరించి చేసిన ప్రయత్నం విఫలమవుతుంది.

మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం గారు వ్రాసిన " వింగ్స్ ఆఫ్ ఫయర్" పుస్తకంలో " నేను నిర్వర్తించే సమస్యాత్మక బాధ్యతల్లో నా శక్తి కొలదీ చేసి, మిగిలినది దేవుని మీద భారం వేసివదిలేస్తాను, దేవుడు నాకు వేరే వాళ్ళ సందేశం ద్వారానో, పుస్తకం ద్వారానో, వేరే విధంగానో సమస్యకు పరిష్కారం దొరికే విధంగా చూసేవాడు" అని వ్రాశారు.

శ్రీ పి.వి.ఆర్.కె.ప్రసాద్, ఐ.ఎ.ఎస్. గారు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పనిచేసినప్పుడు దైవ సహాయం ఏ విధంగా ఉంటుందో వారు స్వయంగా అనుభవించిన, కొందరు యాత్రికులకు జరిగిన కొన్ని సంఘటనలు " సర్వ సంభవామ్" అనే పుస్తకంలో పొందుపరిచారు. అనుభవపూర్వకంగా జరిగిన సంఘటనలతో చాలా అద్భుతంగా ఉంది. ఆయన చేసిన ప్రతి దానికి " నాహం కర్తా, హరిః కర్తా" (నేను కర్తని, చేసిది చేయించేది శ్రీహరి మాత్రమే) అని తెలిపారు. పై చెప్పిన ఇద్దరు ఇక్కడ మన ముందే ఉండి కర్తవ్య నిర్వహణలో శ్రద్ధతో, ధృడ విశ్వాసంతో, అర్పణ భావంతో చేసి దైవ సాన్నిధ్యాన్ని అనుభవించి ఎంతో ఉన్నత స్థానం పొందినవారు. కావున ఎప్పడో వేదకాలంలోనే కాకుండా ఇప్పడు కూడా క్రమశిక్షణ, సత్యం, ధర్మం, మంచి చెడులకు ఫలితాలలో ఎప్పడూ మార్పులేదు.

కుటుంబంలో కొంతమందైనా భక్తి భావంతో ఉండడం, పూజా కార్యక్రమాలు నిర్వహించడం, దేవాలయాలకు వెళ్ళడం వంటివి చిన్న పిల్లల మీద చాలా మంచి ప్రభావం చూపిస్తాయి. దేవుడంటే భయం లేకపోతే, భక్తి కూడా ఉండదు. మనం ఎప్పడు భయ భక్తులతో పూజా పునస్కారములు చేస్తామో పిల్లలకు అదే భావాలు ఏర్పడతాయి.

జీవితమనే కట్టడానికి బాల్యం పునాది రాయి. బాల్యంలో నాటే విత్తనంతో జీవిత వృక్షం వికసిస్తుంది. బాల్యంలో బోధించే విద్య, కళాశాలల్లో, విశ్వ వృక్షంగా వికసిస్తుంది. బాల్యంలో బోధించే విద్య, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో నేర్చుకొనే విద్యకన్నా ఎంతో ప్రధానమయినది. మనిషి పెరుగుదల ప్రక్రియలో, పరిసరాల అధ్యయనం, తగినటువంటి మార్గ దర్శకత్వం ముఖ్యమయినవి. జీవితమనే పుష్పానికి పిన్న వయస్సు మొగ్గ తొడిగే సమయం. ఇతరుల విభిన్న అభిప్రాయాలతో మనస్సుని కలవరపెట్టకుండా బాల్యావస్థని కాపాడాలి. లేత మనసుని మలచటం చాలా సులువు. ప్రేమతో త్రోవ చూపడం, సరియైన సంభాషణ చేయడం చాలా ముఖ్యం. తల్లిదండ్రులు తమ పిల్లలపై సరియైన శ్రద్ధ చూపితే వారు కౌమారదశని జాగ్రత్తగా దాటుతారు. ఈ దశలో మనస్సులో అనేక అలవాట్లు రూపుదిద్దుకుంటాయి.



ప్రార్థన మరియు మననం మంచి అంతర్గత గుణమును అలవర్చుకోవాలన్న మన ఇచ్ఛాశక్తిని బలపరుస్తాయి.

మనము ఏదైనా చెడ్డపని చేసేటప్పడు మన అంతరాత్మ చెయ్యవద్దు అని హెచ్చరిస్తుంది. దానిని ఆలకించి మానేస్తే మంచే జరుగుతుంది. ఇతరుల ప్రోద్బలం వల్లనో, మన అహంకారం వల్లనో ఆత్మ హెచ్చరిక లెక్కచేయకుండా చేస్తే, రాను రాను తప్పడు పనులకు అలవాటు పడితే, ఆత్మ హెచ్చరించడం కూడ మానేస్తుంది.

చిన్నతనంలో భక్తిభావం, క్రమశిక్షణ, సంస్కారం అలవడి ఉంటే చాలా వరకు ఆత్మ చేసే హెచ్చరికలు పాటించే అవకాశం ఉంటుంది.

నా చిన్నతనంలో నాకు పది సంవత్సరాల వయస్సు వచ్చే సమయానికే తోబుట్టువులు, అన్న నాకు దూరంగా కాపురాలు పెట్టారు. ఒక అక్క, మా అమ్మ మాత్రం నా బాగోగులు చూసుకొంటూ చదివించారు. మా అక్కకు భక్తి భావం ఉండేది. మా అమ్మ శుభ్రత, సమయపాలన, క్రమ శిక్షణగా ఉండేవారు. మా అమ్మ ఒక నిర్ణయం తీసుకుంటే వేరే వాళ్ళ మాట ఆలకించేది కాదు. క్రమ శిక్షణ వల్ల ఇచ్ఛా శక్తి (విల్ పవర్) పెరుగుతుంది. వీరి ఇద్దరి గుణాలు నాకు వంట బట్టినాయి. క్రమశిక్షణ అనేది మనం చేరవలసిన గమ్యానికి చేరుటకు రాజబాట. అటుకాకుండా అవసరం లేని ఆకర్షణకు లోనై చిన్న చిన్న దారులలో ప్రయాణిస్తే జీవితగమ్యం చేరే వరకు నమ్మకము లేదు.

ఒక డాక్టరు, ఇంజనీరు మరియు ఇతర వృత్తులను విద్యాలయాల్లో శిక్షణ ఇచ్చి సమాజంలో సేవ చేసే బాధ్యత అప్పగించుతారు. అదే విధముగా మానవ జన్మ ఎత్తినందుకు దేవుడు కూడా మనకు కొన్ని బాధ్యతలు అప్పచెబుతారు. వాటికి తగిన విధంగా మనలను కూడా ముందుగానే తయారు అయ్యే అవకాశమిస్తారు. దానికి నా జీవితమే ఉదాహరణ. నా చిన్నప్పటినుండి తర్వాత వయస్సు పెరిగే కొలదీ నాలో చాలా కోర్కెలు కలుగుతూ ఉండేవి. ఈ జన్మలో తీరకపోయినా ఇంకొక జన్మలో అయినా తీర్చమని దేవుణ్ణి అప్పడప్పడ్రు ప్రార్థించేవాణ్ణి. అవి ఇంజనీరు, డాక్టరు కావాలనీ, స్పోర్ట్సులో మెడల్సు సంపాదించాలనీ, కండలు పెంచి బలంగా ఉండాలనీ, విమానయానం చేయాలనీ, విదేశాలు చూడాలనీ, రచయిత కావాలనీ, బీదలకు సేవ చేయాలనీ, మంచి వ్యాపారము, మంచి ఇల్లు కావాలనీ కోర్కెలు కలుగుతూ ఉండేవి. పై కోర్కెలన్నీ దేవుడు ఈ జన్మలోనే తీర్చేశాడు. ఆ కొన్ని ముఖ్య సంఘటనలు ఈ క్రింద వివరిస్తాను.

మాది చాలా పేద కుంటుంబం. మా అక్క చేతుల కష్టం మీదే మా సంసారం నడిచేది. నేను అందంగా ఉంటాను, అన్ని విషయాల్లో చొరవ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=302**